మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 16 డిసెంబరు 2024 పేజీలు 8

# పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ







**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలిసినశ్రీ పడమటి ఆంజనేయస్వామిని రాష్ట్ర అటవీ,దేవాదాయ శాఖ మంత్రి ఆదివారం దర్శించుకున్నారు. పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగే రథోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరు కాగా, మక్తల్ మినీ ట్యాంక్ బండ్ వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంత్రి కొండా సురేఖ కు పుష్పగుచ్చాలి ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి స్థానిక నల్లజానమ్మ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్ల జానమ్మ దైవ శక్తిని, ఆలయ ప్రాముఖ్యతను మంత్రికి వివరించారు. ఆ తర్వాత పడమటి ఆంజనేయస్వామి ఆలయానికి మంత్రి చేరుకోగా ఆలయ అర్చకులు మంత్రికి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పడమటి ఆంజనేయస్వామికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి , ఎమ్మెల్యే కు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రాలతో సత్కరించి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. కాగా మంత్రి పర్యటన సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య నేతృత్వంలో మక్తల్ పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, గణేశ్ కుమార్, ఎ.రవి కుమార్, ఫయాజ్, కావలి రాజేందర్, చందాపురం వెంకట్రాములు, నాగరాజు, గోవర్ధన్, గుంతలి రవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ గా మహబూబ్ నగర్

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్ గా మహబూబ్ నగర్ అప్ గ్రేడ్ కాబోతుంది అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం డిసెంబర్ 7 న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన రోజునే మేము పాలకులం కాదు సేవకులం అని స్పష్టం చేశారని వారి మాటకు అనుగుణంగా మేము ఎమ్మెల్యేలుగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నామని , మా పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ పదవులలో ఉన్నవారు సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. సమస్యలు ఎక్కడ ఉన్న అక్కడ చేరుకొని, వాటి సమస్యల పరిష్కారానికి మేమంతా ఏకమై కృషి చేస్తామని, అందులో భాగంగానే మొన్న ప్రభుత్వ బిఈడి కళాశాల లో విద్యార్థులకు అత్యవసరమైన శౌచాలయాలను ఏర్పాటు చేయుటకు మేము మా నాయకులు అందరం కలిసి ఫండ్ ఏర్పాటు చేసి నిర్మాణ ప్రక్రియ ప్రారంభించామని ఆయన చెప్పారు. అలాగే నియోజకవర్గం లోని రామిరెడ్డి గూడెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల లో గత పది సంవత్సరాలుగా కళాశాల మైదానంలో పొదలు , పిచ్చి మొక్కలు తోటి అస్తవ్యస్తంగా ఉంటే కళాశాల ప్రిన్సిపాల్ ఆవేదన చెంది, గత పది సంవత్సరాలుగా ఎవరికి చెప్పినా, సమస్య తీరలేదు అని ఆవేదన తో మా దృష్టికి తెచ్చారని, ఈరోజు 100 మంది కార్యకర్తలు, నాయకులు, డ్రోజర్లు, జేసిబిలు పెట్టి, కళాశాల మైదానంలో శుభ్రం చేశామని ఆయన తెలిపారు. రాజాకీయం అంటే సేవ చేయడం, ప్రజల్లో మమేకమై వారి సమస్యల్ని పరిష్కరించడం అని నాడు మహాత్మా గాంధీ చెప్పారని, కానీ, గత పది సంవత్సరాలుగా భయపెట్టడం, భయభ్రాంతులకు గురిచేయడం, దౌర్జన్యం చేయడం, జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రతి ఆదివారం తప్పనిసరిగా ఏదైనా ప్రభుత్వ కళాశాల, పాఠశాల, ఆఫీస్ లలో మేము శ్రమదానం చేసి, వీలైనంత వరకు సమస్యలు పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ పురపాలక పరిధిలోని అన్ని వార్డుల్లో మా మున్సిపల్ చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్, ముడా చైర్మన్ లు తిరిగి ప్రజలనుంచి సమస్యలు తెలుసుకొంటారని, ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ చేయుటకు విధివిధానాలను తయారు చేస్తున్నారని, మహబూబ్ నగర్ కార్పోరేషన్ గా మారితే అదనపు నిధులు వస్తాయని, కేంద్రం నుంచి కూడా నిధులు తెచ్చేందుకు బిజేపి నాయకులను కూడా సంప్రదించి అధిక సంఖ్యలో నిధులు తెచ్చే ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు. మిగతా 2లో

# నేటి విద్యార్థులే రేపటికి దేశ సంపద...

- ప్రభుత్వం సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్న స్థాయి నుండి.. ఉన్నత స్థాయికి చేరుకోవాలి...
- ఎంపీగా తనకు ఏడాదికి వచ్చే ఐదు కోట్ల రూపాయల నిధులను పేద విద్యార్థుల హాస్టల్లు.. విద్య అభివృద్ధికి ఖర్చు చేస్తా..
- రూ : 150 కోట్లతో సమీకృత విద్యా కేంద్రం..
- మిగులు రాష్ట్రాన్ని అప్పగిస్తే అప్పులకుప్పగా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన గత బీఆర్ఎస్ సర్కార్... నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి..
- విద్యలో వనపర్తికి జాతీయస్థాయి గుర్తింపును తీసుకురావాలి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నేటి విద్యార్థులే రేపటి కి దేశ సంపదని ప్రభుత్వ పాఠశాలల్లో.. వసతి గృహాల్లో చదివే పేద విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పిలుపునిచ్చారు ఆదివారం వనపర్తి కస్తూర్బా గాంధీ, గురుకుల పాఠశాలను సందర్శించిన అయినా విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలోఎంపీ మల్లు రవి మాట్లాడుతూ. కస్తూరుబా గాంధీ పాఠశాల మిగతా 2లో

# మొదటిరోజు గ్రూప్-2 ప్రశాంతం

- గ్రూప్-2 పరీక్ష కేంద్రాల తనిఖీ
- గ్రూప్ -2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం దేవరకద్ర మండలం చౌదరపల్లె లోని శ్రీ విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ,మహబూబ్ నగర్ పట్టణం లో మహబూబ్ నగర్ హై స్కూల్,సంస్కార్ విద్యాలయ,బ్రైట్ గ్రామర్ స్కూల్,మధ్యాహ్నం సెషన్‌లో మహబూబ్ నగర్ పట్టణం తక్ష శిల హై స్కూల్,రైన్ బో స్కూల్,ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్ )పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని పరీక్ష ముగిసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## రాజమురయ్య ఆంజనేయస్వామినీ దర్శించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న రాజమూర్లో వెలిసినటువంటి చిన్న రాయుడు ఆంజనేయస్వామి. బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు ఆదివారం నాడు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి వారి దంపతులతో కలిసి. ఆంజనేయ స్వామిని దర్శించుకుని ఆలయంలోని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆలయ ఈవో కమిటీ సభ్యులు కలిసి స్థానిక ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి షళువతో సత్కరించి సన్మానించారు.నేడు స్వామివారికి పంచామృత అభిషేకం ప్రత్యేక అలంకరణ అభిషేకాలు.రాత్రికి గజవాహన సేవ. కార్యక్రమాలు నిర్వహిస్తారు నేడు రథోత్సవం సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

## మున్సిపల్ కార్పొరేషన్ గా మహబూబ్ నగర్

(మొదటిపేజీ తరువాయి)

నేను పట్టణం లోని చాలా మందిని కూడా సంప్రదించానని ఆయన చెప్పారు. నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత స్వేచ్ఛా వాతావరణం లో తొలిసారిగా అధికారులు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా వారి పనులు వారు నిర్వహించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. వార్డు లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందని, గతంలో కంటే తక్కువ సమయం లోనే సమావేశాలు నిర్వహించుకోవడం మహబూబ్ నగర్ కు శుభపరిణామం అని ఆయన చెప్పారు. మాటలు చెప్పడం కాదు చేతల్లో అభివృద్ధి చూపిస్తాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,సిజె బెనహర్,ఫయాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో నేడు నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షల విధుల లో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలు దీనిని గమనించి ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఒక ప్రకటన లో తెలిపారు.

## కన్మనూర్ మాజీ సర్పంచ్ గారి కూతురిని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అడ్డకల్ మండలంలోని కన్మనూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గౌరెడ్డి సుమతమ్మ భీమ్ రెడ్డి పెద్ద కూతురు ఝన్సీ రాణికి ఇటీవల ఆపరేషన్ కావడం జరిగింది,ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న అడ్డకల్ మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి ఆదివారం కన్మనూరులోని వారి స్వగృహంలో కలిసి ఆమె ను పరామర్శించడం జరిగింది,ఈ కార్యక్రమంలో భీమ్ రెడ్డి, శ్రీరాములు సాగర్, శ్రీధర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లాలో జరిగే మాలల సింహగర్జనకు తరలి వెళ్లిన అచ్చంపేట నేతలు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో నల్లపాడు లో సోమవారం జరిగే మాలల సింహ గర్జనకు తరలివెళ్లిన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మాలమహానాడు నేతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు నల్లపాడు లో జరిగే మాలల సింహ గర్జనకు తరలి వెళ్లారు. అచ్చంపేట మాల మహానాడు నేతలు కుంద మల్లికార్జున్, కల్ముల బాలస్వామి, ఏన్ను పోతుల అనిల్, పేరుమల రాజేష్, మంతటి శ్రీనివాస్, వేదవ్యస్ వెంకటేష్, మైలారం మాజీ సర్పంచ్ ఎల్లికంటీ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.ఎస్సి వర్గీకరణ కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకంగామాల మహనాడు ఆధ్వర్యం లో జరిగే మాలల సింహ గర్జన బహిరంగ సభ కు అచ్చంపేట నుండి మాల మహానాడు నేతలు తరలి వెళుతున్నట్లు వారు తెలిపారు.

## అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటి ఎన్నిక





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనీ వత్తుగుండ్ల గ్రామానికి చెందిన నామాల లాలప్ప ,దాసరి గొల్ల నారాయణ ను క్యాతన్ పల్లి శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల కమిటీ ఉపాధ్యక్షుడిగా నామాల లాలప్ప ,మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా నారాయణ ను జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# నేటి విద్యార్థులే రేపటికి దేశ సంపద...

(మొదటిపేజీ తరువాయి)





మీ ఇంటికన్నా 3 రేట్లు మంచిగా ఉంటోంది.. మేం చదువుకునే కాలంలో సరిగా వసతులు లేవు.. ఇప్పుడు చాలా బాగున్నాయి.. నేను సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో చదువుకున్న.ఏమ్మెల్యే.ఎంపీ అయినా మీరు కూడా బాగా చదువుకొని ఉన్నంత స్థాయి లో ఉండాలి అన్నారు.. ఇక్కడ మంచి సౌకర్యాలు ఉన్నాయి.. పేద తరగతి విద్యార్థులకు మాత్రమే కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఉన్నాయి అన్నారు.బాగా చదువు కష్టపడి చదువుకొని గవర్నమెంట్ గిఫ్ట్ ఇవ్వాలి, రేపు మంచి సమాజాన్ని తయారు చేయాలి. మీరు మంచి మేధావులుగా అయ్యే అవకాశం మీచేతులు ఉన్నది.. మీరు తల్లిదండ్రులుకు మంచి పేరు తావాలి. మీరు గ్రామంనీకు పేరు తావాలి , మీరు చదువు కావలసిన అన్ని వసతులు కల్పించే నా బాధ్యత తీస్కోనటున అన్ని అన్నారు. పార్లమెంటుకు సంబంధించిన నిధులు 5 కోట్ల రూపాయలు సోషల్ వెల్ఫేర్ స్కూల్ కి ఖర్చు చెయ్యాలి అన్ని మూడు జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లకు చెప్పాను పాఠశాల పైన 5 కోట్ల ఖర్చు చేస్తా అన్నిఅన్నారు.

**150 కోట్లతో ఇంటర్నేషనల్ సమీకృత భవనం :** వనపర్తి లో సమీకృత భవనం మంజూరు అయింది దాదాపుగా 2500 మంది స్టూడెంట్స్ చదువుకోడానికి వెసులుబాటు ఉంటుంది. దీనిని ఇంటర్నేషనల్ లెవల్ మాదిరిగా తయారు చేస్తాం దీనికి దాదావు 150 కోట్ల తో రూపాయలతో నిర్మాణం చేపడుతున్నాం. ఇక్కడ అన్ని రకాల సదుపాయాలు కల్పించి. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చేస్తాం అని అన్నారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో పాఠశాలలో అభివృద్ధి పరచకుండా ఇబ్బందులకు గురి చేశారు.మనకు తెలంగాణ వచ్చినాపుడు 17వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్ర ని అప్పుల రాష్ట్ర గా మార్చారు. గత పాలకులు 7 లక్షలు కోట్ల రూపాయలు అప్పులు చేసి వెళ్లారు దాని గాను 6 కోట్ల వడ్డీ కడుతున్నాం. దాని వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికగా ఇబ్బంది లో ఉంది.. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయిలు కోసం డబ్బులు లేక కొంచం కొంచం సారి చేస్తున్నామ్ అన్నారు.

**ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి :** ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజవర్గంలో ఉన్న కస్తూర్బా గాంధీ,గురుకుల స్కూల్ లో గత పాలకుల పాలనాలో 10 సంవత్సరాల కాలం సమస్యలు పెట్టి వెళ్లారు,ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో మేం చెప్పిన అన్నింటిని తీరుస్తామన్నారు. కేజీబీవి స్కూల్ సంబంధించినవి నిధులు సెంట్రల్ నుంచి స్టేట్ నుచి ఫండ్స్ కొంత భాగంగా వస్తాయి. మీకు ఎలాంటి సమస్యలు లేకుండా మేం చూసుకుంటాం అన్ని అన్నారు సక్కగా చదువుకోవాలి మీకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తాం మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి, మీరు కష్టం పడి బాగా చదువుకోవాలి ఉన్నత స్థాయి ఎదగాలని వనపర్తి మంచి పేరు తీసుకురావాలని అన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పూటపాకాల మహేష్, మాజీ పీసీసీ డెలిగేట్ సభ్యులు శంకర్ ప్రసాద్, ఎంపీపీ కిచ్చా రెడ్డి, ఎంపీపీ శంకర్ నాయక్, కౌన్సిలర్లు, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి మైనారిటీ నాయకులు రహీం, స్కూల్ ప్రిన్సిపాల్, కేజీవీబీ అధికారి శుభలక్ష్మి, స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## నేటి నుంచి సి ఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి సి ఎం కప్ క్రీడా పోటీలు రాష్ట్ర ప్రభుత్వం ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుఈ నెల16నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన. క్రీడల యువజన కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. వాలీబాల్ కబడ్డీ, ఖో -ఖో , అథ్లెటిక్స్, బాస్కె ట్బాల్, యోగ ,రెజ్లింగ్, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, ఫుట్బాల్, బాక్సింగ్, నెట్ బాల్, బాక్సింగ్, బేస్బాల్, జూడో,చెస్స్,సైక్లింగ్%ు%మొత్తం 20 రకాల జిల్లా క్రీడా పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలు చేసి జట్టులను పంపించడం జరుగుతుందినీ తెలిపారు. అయితే 16న ఉదయం 10:30 గంటలకు మొదటి రోజు మినీ స్టేడియం లో వాలీబాల్ క్రీడతో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు.17న యోగ బ్యాడ్మింటన్ బాక్సింగ్ కిక్ బాక్సింగ్ జూడో బిలియర్డ్స్ స్నూకర్ స్విమ్మింగ్ పోటీల నిర్వహణ ఉంటుందన్నారు.18.న రెజ్లింగ్ బాస్కెట్బాల్ హ్యాండ్ బాల్ ఫుట్బాల్ బేస్బాల్ చెస్ నెట్ బాల్ పోటీల నిర్వహణ ధన్వాడలో ఉంటుందనీ అలాగే ఇదే రోజున కబడ్డీ పోటీలు ఉంటాయనీ 19న ఖో- ఖో క్రీడా పోటీల నారాయణపేటస్టేడియంలో ఉంటుందనీ వివరించారు.20న అథ్లెటిక్స్ పోటీలు నారాయణపేటలో ఉంటుందనీ . ఇదే తేదీన సైక్లింగ్, ఊషు పోటీల నిర్వహణ మక్తల్ లో నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. కావున జిల్లాలోని 12 మండలాల నుంచి 3 మున్సిపాలిటీల నుంచి ఎంపిక కాబడిన టీమ్స్ జిల్లా స్థాయి పోటీలకు పాల్గొనడానికి రావడం జరుగుతుంది.జిల్లా లోని అన్ని మండలాల నుంచి వివిధ రకాల క్రీడా నిర్వహణ స్థలాలకు ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని తెలిపారు.

## గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పర్యవేక్షించిన ఎస్పి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆదివారం జరిగిన గ్రూప్ - 2రాత పరీక్షలు మొదటి రోజుకు సంబంధించి పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నారాయ ణపేట జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను, బందోబస్తు ఏర్పాట్లను, పరీక్ష సరలిని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ద్వారక హై స్కూల్ పరీక్ష కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలోఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమల్లో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయనితెలిపారుఎస్పీ తో పాటు డిఎస్పీ లింగయ్య,సి ఐ శివకు మార్ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## సామూహిక హనుమాన్ చాలీసా తో పులకించిన పేట

### - సనాతన ధర్మం కాపాడే భాధ్యత అందరిది



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సామూహిక హనుమాన్ చాలీసా ప్రవచనంతో నారాయణపేట పట్టణం పులకించిపోయిందిశనివారం రాత్రి స్థానిక శ్రీ బసవేశ్వర దేవాలయం దగ్గర జరిగిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంలో పెద్ద సంఖ్యలోమహిళలు,చిన్నారులు,భక్తులు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం పాటించారు. హనుమాన్ చాలీసా విశిష్టత, ప్రాముఖ్యత గురించి హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ శ్రీ రాంబాబు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. కుల, వర్ణ ,రాజకీయ విభేదాలు లేకుండా మన సంస్కృతిసాంప్రదాయాలనుకాపాడాల్సిందిగా కోరారు.ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలాక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూప్రతి శనివారం అన్ని హనుమాన్ దేవాలయాలలో హనుమాన్ చాలీసా పారాయ ణం జరుగుతున్నదని, ఇకనుండి ప్రతినెల చివరి శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం పట్టణంలోని ఒక దేవాలయం ప్రాంగణంలో జరుగుతుందని తెలిపారు. ఆధ్యాత్మిక ధార్మిక చింతన వల్ల మానవ వికాసం ,బుద్ధి వికాసం జరుగుతుందని వివరించారు,ఈ కార్యక్ర మానికి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ ఐక్యవేదిక సభ్యులు ,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## రేపు వనపర్తి కలక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం రద్దు .. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు జరుగుచున్నందున డిసెంబర్ 16 న సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరు ఫిర్యాదులు తీసుకొని రావద్దని తెలియజేశారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి దంపతుల ఆశీస్సులు తీసుకున్న.. చిన్నారి అనన్య



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తూట్ల వెంకట నరసింహులు. కుమార్తె చిన్నారి అనన్య జన్మదిన సందర్భంగా. దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే తో వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకొని చిన్నారికి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు ఎమ్మెల్యే దంపతులు తెలియజేశారు....

## కడప రాయుడు ఆలయంలో దేవరకద్ర సేవకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల్ గున్ముకుల గ్రామంలోని స్వయంబుగా వెలిసినటువంటి కడప రాయుడు ఆలయంలో. శ్రీ లక్ష్మీనరసింహస్వామి కడప రాయుడు బ్రహ్మోత్సవాల సందర్భంగా. మొదటి రోజు కావడంతో దేవరకద్రకు చెందిన సేవకులు. స్వామివారి సన్నిధిలో పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈరోజు జరిగిన కార్యక్రమంలో నిరంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం దేవరకద్ర సేవకులు పాల్గొనరు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాల బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జోగులంబ 7వ జోన్ డీ ఐ జీ ఎల్ ఎస్ చౌహాన్



**పాలమూరు మేజర్ న్యూస్:** గ్రూప్-2 పరీక్షల నిర్వహణ బందోబస్తు ను జోగులాంబ గద్వాల ఏడవ అధ్యాయం టిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఆదివారం పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను సందర్శించారు. జేపీఎన్సీఈ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద జోన్-7 డీఐజీ ఎల్.ఏస్.చౌహాన్ ఎస్పి డి. జానకితో కలిసి పరిశీలించారు. ఈ సంద్భంగా డీఐజీ మాట్లాడుతూపరీక్ష కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ లేకుండా, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టామన్నారు.అభ్యర్థులుస కాలంలో కేంద్రానికి చేరుకునేందుకు ప్రత్యేక సహాయ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని విస్తృతంగా మోహరించడం జరిగిందన్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాయడానికి ఏర్పాట్లను సమీక్షించి, బందోబస్తు సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. అభ్యర్థుల సమయపాలన, ప్రశాంత వాతావరణం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రెగ్నెంట్ అభ్యర్థి పరీక్ష రాయడానికి రాగా గేటు నుంచి పరీక్షా హాలు దూరం ఎక్కువ ఉన్నందున వద్దకు దూరం ఉన్నందున మానవతా దృక్పథం తో ఆమెను కారులో ఎక్కించి పంపారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ,రూరల్ ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో మొదటి రోజు ప్రశాంతంగా ముగిషిన గ్రూప్-2 పేపర్ 1,2 పరీక్షలు

### - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల్లో మొదటి రోజు ఆదివారం ఉదయం పెపర్ 1, మధ్యాహ్నం పేపర్ 2 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేసిన 32 పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించి, గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా జరిగేలా పర్యవేక్షణ కొనసాగించారని తెలిపారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పరీక్షలను అధికారులు పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 32 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 9731 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్ 1 కు ఉదయం 4772 మంది హాజరయ్యారన్నారు. 4959 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని, 49శాతం హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు. మధ్యాహ్నం జరిగిన రెండవ పేపరుకు 4755 మంది అభ్యర్థులు హాజరు కాగా 4976 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని వివరించారు. మొత్తంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా కే.రవికుమార్ -ప్రధాన కార్యదర్శిగా ఎన్. వెంకటేష్





**పాలమూరు మేజర్ న్యూస్ :** శనివారం జడ్చర్ల పట్టణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యు టి ఎఫ్) జిల్లా 6 వ మహాసభలలో ప్రతినిధులు జిల్లా నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కే రవికుమార్ (మహబూబ్నగర్ గ్రామీణ), ప్రధాన కార్యదర్శిగా ఎన్ వెంకటేష్ (అడ్డాకల్) ఎన్నకయ్యారు. ఉపాధ్యక్షులుగా పి ఉమాదేవి (సి.సి.కుంట), ఆర్.నరసింహులు (మిడ్జిల్) కోశాధికారిగా వి.భాస్కర్ (మూసాపేట్) కార్యదర్శులుగా డి.అజయ్(దేవరకద్ర), హేమంత్ కుమార్ (మహబూబ్నగర్ అర్బన్), మన్యం (జడ్చర్ల), కిష్టునాయక్ (హన్వాడ), ఎస్.వెంకటయ్య (మహమ్మదాబాద్), సుదర్శన్(అడ్డాకల్), ఎం.వేణుగోపాల్(దేవరకద్ర), జయంతి(మూసాపేట్), అర్చన (దేవరకద్ర), ఖాదరయ్య(భూత్పూర్) ఎన్నుకున్నారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గా శివరాజ్ (మూసాపేట్) సభ్యులుగా హనుమంతు నాయక్ (రాజాపూర్),కృష్ణయ్య (నవాబ్ పేట్), ఎం.శంకరయ్య సి సి కుంట ఎన్నికయినట్లు తెలిపారు. వారితో పాటు అకాడమిక్ కమిటీ కన్వీనర్ గా ఎం.రాములు (కోయిలకొండ), కో కన్వీనర్ గా వి.రాములు (అడ్డాకల్) సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ గా ఎస్.వెంకటయ్య (మిడ్జిల్), కో-కన్వీనర్ గా జీ నరేష్ (జడ్చర్ల)సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గా ఇరువింటి వెంకటేశ్వర శర్మ (మహబూబ్నగర్ గ్రామీణ), కో కన్వీనర్ గా కేతూరి నాగరత్నం (జడ్చర్ల), వి.రాంబాబు (హన్వాడ) స్టడీ సర్కిల్ కమిటీ కన్వీనర్ గా వేణుగోపాల్ వర్మ (నవాబ్ పేట్),యు టి ఎఫ్ మాసపత్రిక కన్వీనర్ గా శంకర్ నాయక్ (దేవరకద్ర), కో-కన్వీనర్ గా గంట శ్రీనివాస్ (గండీడ్), మహిళా సబ్ కమిటీకన్వీనర్ గా ప్రభావతి (మిడ్జిల్), కో కన్వీనర్లుగా కనకమ్మ, తిరుపతమ్మ నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, ఎన్. వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ,ఈ -కుబేరులో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని మహాసభలో తీర్మానం చేశామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం అమలుపరిచి వారు చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని సభ తీర్మానం చేసిందన్నారు.ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఉపవిద్యాధికారులు, ఎంఈఓ , డైట్, బీ ఈ డీ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని కోరినట్లు పేర్కొన్నారు.పి ఆర్ సి రిపోర్టును బహిర్గతపరిచి వేతన సవరణను అమలు పరచాలని, గురుకుల పాఠశాలల సమయాన్ని మార్పు చేసి ఉదయం 9 గంటల నుండి నిర్వహించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాలను జీరో వన్ జీరో హెడ్ ద్వారా అందజేయాలని తీర్మానాలను సభ ఆమోదించిన్నారు.

## బసవన్న చౌరస్తా ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని రెండో రైల్వే గేట్ సమీపంలో నూతనంగా నిర్మాణమైన బసవన్న చౌరస్తాను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. బీరల్లి చౌరస్తా బదులు నేటి నుండి ఈ ప్రాంతాన్ని శ్రీ బసవన్న చౌరస్తాగా నామకరణం చేశారు. ఎమ్మెల్యే కు వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీనరసన్నమ్మ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. వార్డు ప్రజలు ఎమ్మెల్యే గారికి ఘనంగా ఎద్దుల బండ్ల పై ర్యాలీగా బసవన్న చౌరస్తా వరకు స్వాగతం పలికారు. బసవన్న చౌరస్తా ను వ్యవసాయాన్ని ప్రతిబింబించే విధంగా ఎద్దులు నాగలి, రైతును ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వార్డు లో జరిగిన అభివృద్ధి సంబంధించిన ఫోటో గ్యాలరీ ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కన్మనూర్ గ్రామంలో వస్తూ పూజ

## పాల్గొన్న అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అడ్డాకల్ మండలం లోని కన్మనూర్ గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి కురుమూర్తి యాదవ్ గృహ వాస్తు పూజ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి అడ్డాకల్ మాజీ జడ్పిటిసి నల్ల మద్ది రాజశేఖర్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. రాజశేఖర్ రెడ్డి తో పాటు తోపాటు కార్యక్రమంలో భీమ్ రెడ్డి, శ్రీరాములు సాగర్, ఏ పి ఎం తిరుపతి రెడ్డి, శ్రీధర్ యాదవ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ వర్గీకరణకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారు.

## డిసిసి వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కమీషన్ నివేదిక ఆధారంగా శాస్త్రయంగా రిజర్వేషన్ల వర్గీకరణం చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రెడ్డి ప్రకటించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీ కృష్ణ గారు సుప్రీంకోర్టు తీర్పులు గౌరవిస్తూ ఎస్సి వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నట్లు అడ్వకేట్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గం మరియు ఉప కులాలు ఎలాంటి ఆందోళన అవసరం లేదని వారు అన్నారు.

## జూపల్లి మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్ సేవలు మరువలేనివి

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జుబాయ్



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లి మాజీ సర్పంచ్ నకిన మౌని జంగయ్య యాదవ్ సేవలు మరవలేనిదని కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జుబాయ్ అన్నారు. ఆదివారం మండలంలోని జూపల్లిలో మాజీ సర్పంచ్ నాకినమోని జంగయ్య యాదవ్ 3వ వర్ధంతి వేడుకలు పలువురు నాయకులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నకినమోని జంగయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగయ్య యాదవ్ గ్రామానికి సర్పంచ్ గా ఉండి అనేక అభివృద్ధి పనులు నిర్వహించారని అన్నారు నిరంతరం ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, జంగయ్య, వెంకటయ్య, సిరాజ్, గోపాల్, దేవేందర్, సాయులు, సైదులు, నకినమోని కార్తీక్ యాదవ్, రాజు , మల్లికార్జున్, దశరథం, అంజి, రామస్వామి,తిరుపతి,శ్రీకాంత్, జహంగీర్, ఈదమయ్య,శేఖర్, కృష్ణయ్య, అల్లాజి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 1, 20000 ఆర్థిక సాయం...

## ప్రవీణ్ క్ నివాళులర్పించిన మాజీ సైనికులు.



**కోయిల్ కొండా నేచర్ న్యూస్:** మహబూబ్నగర్ మోతి నగర్ లో నివాసమున్న మాజీ సైనికుడు ప్రవీణ్ చనిపోవడంతో ఆయన కుటుంబానికి లక్ష 20వేల రూపాయలు తోటి మాజీ సైనికులు ఆర్థిక సాయం అందించారు. మాజీ సైనికులైన ప్రవీణ్ విధి నిర్వహణలో దేశ సేవలో తోటి సైనికుల తో పాలు పంచుకోవడం జరిగిందని తెలియజేశారు. యూనిట్ 871 ఫీల్డ్ రిజిమెంట్లో లో విధి నిర్వహణ చేశామని తెలిపారు. అంతకుముందు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన సైనికులు వై వి రావు, కేస్ రెడ్డి, మల్లేష్, హనుమంతు, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన వెల్టూరి గెలువయ్య గత 15 రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. 1992- 93 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మృతి చెందిన గెలవయ్య కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి 18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలోయేశాల వేద మూర్తి ఇడమోనితిరుపతయ్య బాలు కాలూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు పరీక్ష ప్రశాంతం



### - గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

### - అంధ అభ్యర్థిని ప్రత్యేకంగా పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రూప్ -2 పరీక్షా కేంద్రాలను ఆదివారం జరిగిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.ఉదయం మొత్తం 3వేల994 మంది అభ్యర్థులకు 2వేల 52 మంది,మధ్యాహ్నం 3 వేల 994 మందికివ్2వేల 46 మంది హాజరయ్యారు.పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. పట్టణంలోని బ్రిలియంట్, శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న గ్రూప్2 పరీక్షా సరళిని కలెక్టర్ పర్యవేక్షించారు. ఆయా కేంద్రాలలో ఆదివారం నాటి పరీక్షకు ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారు?.. ఎంత మంది గైర్హాజరు అయ్యారని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. అయితే శిశు మందిర్ పాఠశాల కేంద్రంలో ఓ అంధత్వ అభ్యర్థి సహాయ కురాలి సహాయంతో పరీక్ష రాస్తుండటాన్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓ ఎం ఆర్) పత్రాలను ఎలా తీసుకు వెళ్తారని, రూట్ అధికారి ఎవరు అని ఆ కేంద్ర అధికారిని అడిగి తెలుసుకున్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



### - రైతుకు ఆర్థిక సాయం చేసిన యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం గ్రామంలో అచ్యుతాపురం గ్రామంలో మచ్చ చంద్రయ్య అనే రైతు గడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిస్థాయిలో కాలి బూడిద అవ్వడంతో జరిగింది రైతు కష్టాన్ని అచ్యుతాపురం యువ నాయకుడు బి గాంధీ నాయుడు జిల్లా యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి రైతు మచ్చ చంద్రయ్య కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, అంజి,శేఖర్, సాయి,నరేష్, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన



### - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మాజీ ఆర్డీవో, నారాయణపేట అడిషనల్ కలెక్టర్ కందూరి చంద్రారెడ్డి కూతురు వివాహం హస్తినాపురం జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. చంద్రారెడ్డి కూతురు స్ఫూర్తి %ఉ% కమల్ నయన్ రెడ్డి వివాహానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని దీవించడం జరిగింది. చంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో శ్రేయోభిలాషులతో సరదాగా కాసేపు మాట్లాడటం జరిగింది. వివాహానికి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు పాల్గొనడం జరిగింది.

# దేవాదాయ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ ను రూపొందించాం

## - రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని దేవాదాయ భూముల పరిరక్షణకు సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు రాష్ట్ర అటవీ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి, దేవుడి మాన్యాల పై ఎలాంటి శ్రద్ధ చూపలేదని, కానీ తమ ప్రభుత్వం ఆలయాలతో పాటు వాటికి భూములను కాపాడుకునేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతోందని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత పాలకులు యాదాద్రి పేరిట యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి ని అసంపూర్తిగా వదిలేసిందని ఎద్దేవా చేశారు. భక్తులకు సరియైన సౌకర్యాలు కల్పించలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టిందని, ఆలయంలో వృద్దులు, పిల్లలు, వికలాంగుల కు ప్రత్యేక దర్శనానికి అవకాశం కల్పిస్తోందన్నారు. క్యూ లైన్లలో భక్తులు ఎండకు ఇబ్బంది పడకుండా నీడను కల్పించామన్నారు. . ఇటీవలే సీఎం యాదగిరి లక్ష్మీనరసింహస్వామినీ దర్శించుకున్న సందర్భంగా ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనుల పై సంబంధిత అధికారుల కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయమే కాకుండా రాష్ట్రంలోని మిగతా దేవాలయలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకోసం దేవాలయాలకు సంబంధించి వృధాగా ఉన్న భూములను మహిళా సంఘాల సభ్యులకు లీజుకు ఇచ్చి వాటిలో సోలార్ ప్లాంట్లు, ఆయిల్ ఫామ్ సాగు చేయడంతో వచ్చే ఆదాయంతో దేవాలయాలను అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. ఇందుకోసం తాము ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి చర్చించినట్లు చెప్పారు. దేవాలయ భూములను ఆక్రమించుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అలాంటివి ఏమైనా ఉంటే తమ డిపార్ట్మెంట్ దృష్టికి తీసుకువస్తే వాటిపై కమీషనర్లతో చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. దేవాలయాలకు సంబంధించిన వెండి, బంగారు ఆభరణాలను లాకర్లలో పెట్టకుండా ఆయా దేవాలయాలలో కొలువై ఉన్న దేవత మూర్తుల అలంకరణలకు ఆభరణాలను ఉపయోగించాలని అధికారులకు చెప్పడం జరిగిందని ఆమె తెలిపారు. ఏపీ లోని తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రం తరహాలో మన యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తోందన్నారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలక మండలి నీ ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. మన రాష్ట్రానికి సంబంధించిన దేవాదాయ భూములు ఏపీలోనూ ఉన్నాయని, వాటి వివరాలు సేకరించి సమగ్ర నివేదిక ఇవ్వాలని దేవాదాయ శాఖకు చెందిన ఉన్నతాధికారులకు సూచించడం జరిగిందన్నారు. మక్తల్ ప్రాంతం అతి పురాతనమైన మందిరాలు, మఠాలకు నిలయమై ఉందని వాటిని అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ప్రతిపాదనకు స్పందించిన మంత్రి క్రిష్ణా పుష్కరాలకు అవసరమైన నిధులతో పాటు ఈ ప్రాంతంలో ఉన్న దేవాలయాలకు సంబంధించిన అభివృద్ధి ప్రతిపాదనలతో సమగ్రమైన డీ పీ ఆర్ డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు ఇస్తే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్ళి నిధులు మంజూరు చేయించి ఆ దేవాలయాలను అభివృద్ధిలోకి తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. 500 సంవత్సరాల చరిత్ర కలిగిన పడమటి ఆంజనేయస్వామినీ దర్శించుకునేందుకు తనను ఆహ్వానించినందుకు ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే శ్రీహరికి ధన్యవాదాలు తెలిపారు. ఆసియా ఖండంలోనే పడమటి దిక్కున ఉన్న ఆంజనేయ స్వామి ప్రతిమను జాంబవంతుడు ప్రతిష్టించిన చరిత్ర ఈ ఆలయానికి ఉందని, లక్షలాది మంది భక్తులు అలాయన్ని సందర్శించి స్వామిని దర్శించుకుంటారని చెప్పారు. ఆలయంలో పై కప్పు లేదని ఆలయ అరచకులకు అడిగితే పలుమార్లు పైకప్పు నిర్మించినా.. నిలవ లేదని, పై కప్పు లేకపోవడమే స్వామికి ఇష్టమేమో అని అర్చకులు చెప్పినట్లు ఆమె తెలిపారు. అలాగే స్వామి విగ్రహం కూడా పూర్తిగా నేలకు తాకడం లేదని గాలిలో ఉందనే విషయం తనను సంభ్రమాశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఇంతటి వింతలు విశేషాలు కలిగిన పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకునే భాగ్యం కలగడం సంతోషంగా ఉందన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని అలయాలతో పాటు నదీ పరివాహక ప్రాంతాలలో వెలసిన ఆలయాలకు సంబందించిన భూముల నివేదిక ఇస్తే అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. దేవాదాయశాఖ పరిధిలో వచ్చే ఆలయాలకు పాలక మండలి సభ్యుల పేర్లు పంపిస్తే పాలక మండలిలను ఏర్పాటు చేస్తామన్నారు. చివరగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నియోజకవర్గంలోని అలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరికి ప్రతిపాదనలను మంత్రికి అందజేశారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, నాయకులు బాలకృష్ణారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, దేవాదాయ జిల్లా కమిషనర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో కన్నుల పండుగగా ఆంజనేయ స్వామి రథోత్సవం





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం సందర్భంగా.. భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని. తెల్లవారుజామున 5 గంటల కు ఆంజనేయస్వామి ఆలయం. నుండి గ్రామంలోని ఆంజనేయ స్వామి రథోత్సవం తేరును భక్తిశ్రద్ధలతో జై ఆంజనేయం.శ్రీ ఆంజనేయం నామ స్మరణలతో మార్ మ్రోగే విధంగా రథోత్సవాన్ని పురవిదులగుండ లాగుతూ కన్నుల పండుగగా వేడుకలను జరుపుకున్నారు.. అనంతరం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక బిజెపి నియోజకవర్గం నాయకులు కొండ ప్రశాంత్ రెడ్డి అన్నదాన కార్యక్రమం పూజ చేసి ప్రారంభించారు.

## బాలల హక్కులను కాపాడుదాం...

**బాలలు అక్రమ రవాలకు గురికాకూడదు**

**కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** బాలల హక్కులను ప్రతి ఒక్కరు కాపాడాలని కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ . అన్నారు. తేల్కపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామం లో బాలల హక్కుల పై అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలు అక్రమ రవాణా కు గురి కాకుండా జాగ్రత్త పాటించాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని. బాలల పై జరుగుతున్న దాడులు. అగాయిత్యాలు. జరగకుండా పోరాడవలసిన బాధ్యత తమ పై ఉందని అన్నారు. ఎక్కడైనా పిల్లల వేధింపులకు. అక్రమ రవాణా. బాల్య వివాహాలు.బాలల తో పనులు చెప్పిస్తే.వెంటనే 1098.100 కు కాల్ చేయాలనీ కోరారు .ఈ కార్య క్రమం లో కోనేర్ సంస్థ మొబులేజరు రజిత. అంగన్వాడీ టీచర్ వసంత. గ్రామస్తులు కృష్ణాయ. చంద్రమ్మ.నిరంజన్ గోవర్ధన్ రెడ్డి. సహీన్స్. కమలమ్మ. నాగమ్మ.రామచంద్రయ్య. రాజు. రమేష్. అలివేల.

## రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రెగ్యులర్ పోస్టులకు తమను కన్వర్షన్ చేయాలంటూ విద్యుత్ శాఖ ఆర్టిజన్లు ఆదివారం గద్వాల ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలుగా ఆర్టిజన్లుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. 2017 జులై 29న గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టిజన్లను విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, మరుసటి రోజు కొంత మంది నిరుద్యోగులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం ఆర్టిజన్లకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఆ తరువాత విద్యుత్ సంస్థ యజమాన్యం పూర్తి స్థాయిలో పర్మినెంట్ చేయకుండా మొదటి ఆర్డర్ను రద్దు చేసి కొత్తగా ఫ్యాక్టరీ చట్టం 1946 స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్ తేరపైకి తెచ్చి మమ్ములను పర్మినెంట్ చేయకుండా నేరుగా వేతనాలు మాత్రమే ఇస్తున్నారన్నారు. సమాజం దృష్టిలో మేము పర్మినెంట్ కార్మికులము.. ప్రభుత్వం, విద్యుత్ సంస్థల లెక్కల ప్రకారము మేము అవుట్ సోర్సింగ్ కార్మికులుగా ఉన్నామని వారు వాపోయారు. అంతేకాకుండా మేము ఒక్కో సబ్ స్టేషన్లలో (5)గురు చేయవలసిన పనిని (2) ఇద్దరితో (3) ముగ్గురితో చేసిస్తున్నారన్నారు. ఆర్టిజన్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ జిల్లా చైర్మన్ పరమా లరాజు,జాయింట్ సెక్రటరీ మద్దిలేటి ఉద్యోగులు పాల్గొన్నారు.

# అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- శాన్వి హాస్పిటల్ మల్టీ స్పెషల్టీ లో రాజీవ్ ఆరోగ్య సేవలు ప్రారంభం






**పాలమూరు మేజర్ న్యూస్:** అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక సాన్వి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి అంటూ వైద్యుడిని దేవుడితో సమానంగా అందరూ భావిస్తారన్నారు. వైద్య వృత్తి లో ఉన్న వారు చాలా అదృష్టవంతులు అని చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ పథకానికి 10లక్షలు రూపాయలకు పెంచిందన్నారు.గత ప్రభుత్వం విద్య వైద్యాన్ని విస్మరించాయని గుర్తు చేశారు. గత పదేళ్లుగా ఆరోగ్య శ్రీ పథకం కింద ఉండే ఆసుపత్రుల సంఖ్య ను తగ్గించారని, తాము అధికారంలోకి రాగానే ఆసుపత్రుల సంఖ్యను పెంచమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు.కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, సాన్వి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ వాసు చైతన్య పాల్గొన్నారు.

# పాలకులం కాదు సేవకులం



- ప్రతి ఆదివారం తప్పనిసరిగా ఏదైనా సేవా కార్యక్రమం నిర్వహిస్తాం.
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి
- పారను పట్టి చేత్తను, జేసిబి నడిపి పనికిరాని చెట్లను తొలగించిన ఎమ్మెల్యే
- స్వచ్ఛందంగా శ్రమదానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు..



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మేము పాలకులం కాదు సేవకులం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నాడు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ , కళాశాల లో జరిగిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని, శ్రమదానం చేశారు, నాయకులను కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. పార పట్టి చేత్తను తొలగించారు, జేసిబి నడిపి పనికిరాని చెట్లను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిన్న రాష్ట్ర వ్యాప్తంగా డైట్ నూతన మెనూ ఆవిష్కరణలో భాగంగా రామిరెడ్డి గూడెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ , కళాశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ కళాశాల మైదానంలో సాయంత్రం సమయంలో విష సర్పాలు, అడవి పందులు భయబ్రాంతులకు గురి చేస్తున్నాయని, గత పది సంవత్సరాలుగా ఎవరికి చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం జరగలేదని మా దృష్టికి తెచ్చారని అందుకే మేము మా నాయకులు కార్యకర్తలు అందరం కలిసి ఇక్కడ ఉన్నటువంటి చీదు ను తొలగించేందుకు శ్రమదానం కార్యక్రమం చేస్తున్నామని ఆయన తెలిపారు. రాజాకీయ నారకులంటే ప్రజలను ఇబ్బందులు పెట్టడం , వారి ఆస్తులు గుంజుకోవడం, భయబ్రాంతులకు గురి చేయడం కాదని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన రోజే మేము నాయకులం కాదు సేవకులం అని ఉద్ఘాటించారని ఆయన గుర్తు చేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని మొన్ననే మొదటి ప్రయత్నం గా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి నిధులు సేకరించి మహబూబ్ నగర్ బిఈడి కళాశాల లో మరుగుదొడ్ల ను ఏర్పాటు కు సంబంధించి శంకుస్థాపన చేసుకొన్నామని ఆయన చెప్పారు. ఆదివారం రామిరెడ్డి గూడెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల ప్రాంగణంలో చిన్నారులకు మంచి అహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తే వారు మంచిగా చదువుకొంటారని భావించి స్వచ్ఛందంగా మా కార్యకర్తలు, నాయకులు వచ్చి ఈ గొప్ప కార్యక్రమం లో పాల్గొన్నారని వారందరిని అభినందిస్తున్నాను అని అన్నారు. మహబూబ్ నగర్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ, రాష్ట్రానికి ఉదాహరణ గా నిలుస్తుందని ఆయన చెప్పారు. ప్రతి ఆదివారం ఏదో ఒక సామాజిక సేవ కార్యక్రమాలు మా నాయకులు కార్యకర్తలు నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ప్రిన్సిపాల్ వాణిశ్రీ , కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మఖ్తల్ జాతరకు జనసంద్రం...

- రథోత్సవానికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు...
- కనివినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు...
- తనదైన ముద్ర వేసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి
- జిల్లాలో అతి పెద్ద జాతరగా మఖ్తల్ బ్రహ్మోత్సవాలు...





**మఖ్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతరకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. లక్షలాది సంఖ్యలో భక్తులు రథోత్సవానికి తరలిరావడంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కనివినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేశారు సాయంత్రం రథోత్సవానికి ఎమ్మెల్యే, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. భక్తులు నినాదాల మధ్య రథాన్ని లాగారు.

**తలనీలాలు సమర్పించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి :** ప్రతీ ఏడాది మాదిరిగానే ఈసారి కూడా జాతర రోజున ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తమ ఇంటి దైవం పడమటి ఆంజనేయ స్వామికి తలనీలాలు సమర్పించారు. తెల్లవారుజామున 3 గంటలకు ఆలయానికి చేరుకుని తలనీలాలు సమర్పించారు. అనంతరం వేకువజామున నాలుగున్నర కు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని ఎలాంటి వీఐపీ ప్రోటోకాల్ లేకుండా క్యూ లైన్లలో వెళ్లి దర్శనం చేసుకున్నారు. **పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్ పర్సన్...** జాతర సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగా స్వామి వారికి మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లికార్జున్ పట్టు వస్త్రాలు సమర్పించారు. మున్సిపల్ ఆఫీస్ నుంచి ఆలయం వరకు మేళతాళాల మధ్య వచ్చి స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బీజేపీ నేత బి.కొండయ్య, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రాంలీలా మైదానంలో జాతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కట్టా సురేష్ గుప్తా గ్రైండర్లను ఉచితంగా ఏర్పాటు చేశారు. ఆలయంలో వీహెచ్ పీ ,భజ్ రంగ్ దళ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సేవలు చేపట్టారు. ఇక మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో అత్యవసర వైద్య సిబ్బంది ని ఏర్పాటు చేశారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రథోత్సవం నిర్వహించారు. సహకరించిన అన్ని విభాగాల అధికారులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఈవో శ్యాంసుందరాచారి, ఆలయ ప్రధాన ధర్మకర్త ప్రాణేశాచారి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** నాయుడు పొట్టి శ్రీరాములు పేరుపై విశ్వవిద్యాలయం పెడతానంటాడు , రెడ్డి తొలగిస్తానంటాడు . ఆంధ్ర రాష్ట్ర అవతారం కొరకు ప్రాణత్యాగం చేసిన ఆర్య వైశ్య పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారము రోజు ఆ మహాభావునికి నివాళి అర్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రపరదేశ్ లో పొట్టిశ్రీరాములు పేరుపై విష్వవిద్యాలయాన్నీ నెల్కొలుపుతానని ప్రకటించడం ఎంతో అభినందనీయమని అలంపూర్ అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు . బాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు పొట్టిశ్రీరాములు గారి ప్రాణత్యాగముతో ప్రారంభం అయిందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నో పర్యాయాలుగా పని చేసారని ఒక్కసారి ముఖ్యమంత్రి కాగానే రేవంత్ రెడ్డి పొట్టిశ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి తొలగిస్తానండడం పదవి అఃహంకారం మా లేదా రెడ్డి అఃహంకారమో అర్థం కాలేదు. ఆర్య వైశ్య సోదరసోదరీమణులకు అన్ని ప్రభుత్వాలు సముచిత మైన గౌరం ఇచ్చాయి . కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు రోశయ్యగారికి ప్రతిసారీ మంత్రి వర్గమంలో స్థానం కలిపించిందని ఈ సందర్బముగా అన్నారు . బాబు అధికారంలోకి రాగాన మొదటిసారి ఎంపికైన కర్నూల్ ఎమ్మెల్యే టీజీ భారత్ గారికి మంత్రి పదవి ఇచ్చి గౌరవించారు . సమాజ హితం కోరేవారికి వారి కులానికి గౌరము , గౌరమైన పదవి ఇవ్వడం ధికారంలో ఉన్నవారికి గౌరమ్మ ఇది తెలుసుకొని ప్రభుత్వాలు నడిపితే ఆ రాష్ట్రము , దేశం సుభిక్షంగా ఉంటుందని అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్య వైశ్య ఉమ్మడి జిల్లా యువజన సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు మరియు ఉండవెల్లి మండల ఆర్య వైసి సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ శెట్టి ఒక ప్రకటనలో తెలిపారు.

### నూతన కోర్టు నిర్మాణం కోసం కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాలలో నూతన కోర్టు నిర్మాణం ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని న్యాయవాదులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యే అనంతపురం శివారులో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## మా హయాంలో నూతన కార్యాలయం ఏర్పాటు సంతోషదాయకం సింగిల్ విండో డైరెక్టర్ తక్కెనపల్లి రాజు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి బాలానగర్ మండల ప్రాథమిక సహకార సంఘం నూతన భవనాన్ని తమ హయాంలో ప్రారంభించడం చాలా సంతోషించదగ్గ విషయమని, ఇందుకు కృషిచేసిన స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి, డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డికి సింగిల్ విండో డైరెక్టర్ తక్కెనపల్లి రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాల పాటు కార్యాలయం సరిగ్గా లేనందున... నూతన కార్యాలయ ఏర్పాటు పట్ల తాను సింగిల్ విండో డైరెక్టర్ గా కొనసాగుతున్న సమయంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించ దగ్గ విషయమని ఈ సందర్భంగా తక్కెనపల్లి రాజు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజకీయ పదవుల కొరకు యాదవులు పోరాటం చేయాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** రాజకీయ పదవులైన %మీూ, వీూ% పదవుల కొరకు యాదవులు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు దామరగిద్ద మండలంలోని క్యాతన్ పల్లి శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో అఖిలభారత యాదవ మహాసభ మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పిడుగు నారాయణయాదవ్ అధ్యక్షులుగా పిడుగు శ్రీనివాస్ యాదవ్ అలాగే ఉపాధ్యక్షులను,ప్రధాన కార్యదర్శులను సహాయ కార్యదర్శులను,కోశాధికారులను సలహాదారులను ,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ గతంలో పార్లమెంటులో 80 మంది లోకసభ సభ్యులు ఉండేవారని నేడు అన్ని రాజకీయ పార్టీల నుంచి టికెట్లు ఇవ్వకపోవడం వలన పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో ఏ చరిత్ర చూసిన యాదవులు లేని చరిత్ర లేదని అన్నారు. శ్రీకృష్ణ భగవానుడు ప్రపంచానికి భగవద్గీత అనే గొప్ప గ్రంధాన్ని అందించిన చరిత్ర యాదవజాతికి దగ్గడం మనకందరికీ గర్వకారణమని అన్నారు, దేశంలో అన్ని ప్రాంతాల్లో పరిపాలించిన చరిత్ర యాదవ రాజులకు దక్కిందని అన్నారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మొదటి దర్శనము యాదవులకే దక్కడం మనకు గర్వకారణం అని అన్నారు . తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శ్రీకృష్ణదేవరాయలు యాదవరాజు అని అన్నారు, ముఖ్యంగా యాదవులు రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉండడానికి ప్రధాన కారణం చదువు లేకపోవడమేనని అన్నారు, బ్యాంకులు గానీ గ్రామీణ ప్రాంతంలో షావుకారులు గాని యాదవులకు అప్పు ఇవ్వడానికి వెనకాడరని అడిగిన వెంటనే అప్పు ఇవ్వడానికి ప్రధాన కారణం యాదవులు నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా సదర్ కమిటీ అధ్యక్షులు బాలప్ప యాదవ్, జిల్లా యాదవ సంఘం కన్వీనర్ తిరుపతి యాదవ్, కో కన్వీనర్ మన్నె బస్వరాజ యాదవ్, కో కన్వీనర్ గోపాల్ యాదవ్,కో కన్వీనర్ జి చిన్నయ్య యాదవ్, జాయింట్ కన్వీనర్ కేశవులు యాదవ్ జిల్లా ఉద్యోగుల సంఘం కన్వీనర్ వెంకటేష్ యాదవ్, జాయింట్ కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్ ఉప కోశాధికారి చెన్నప్ప యాదవ్, మీడియా ఇన్చార్జులు ఊషప్ప యాదవ్ భాస్కర్ యాదవ్, రాజు యాదవ్,

## ఘనంగా అయ్యప్ప స్వామి 10 వ వార్షికోత్సవం పూజ






**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని యాదగిరి రోడ్డు బైరంకొండ రోడ్ లో గల శ్రీ ధర్మ సస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో గుడి నిర్మాణం చేసి పది సంవత్సరాలు పూర్తి కావడంతో పదవ వార్షికోత్సవ పూజ చల్ల నరేంద్ర బాబు గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గురుస్వామి తిరుమలేష్ గౌడ్ ఉమాపతి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పదినెట్టాంబటికి పడిపూజ నిర్వహించరు. ఉదయం 9 గంటలకు కలశము పూర్ణం పుష్కలం తో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని జిల్లా కేంద్రం పురవీధుల గుండా ఊరేగింపు తో కార్యక్రమం నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమం అయ్యప్ప స్వామికి నెయ్యి అభిషేకం 18 మెట్లకు పూజ నిర్వహించారు అయ్యప్పలకు అన్నదానం ఆంధ్ర వెంకటేష్ స్వామి నిర్వహించారు ఈ కార్యక్రమంలో కర్ణాటక తెలంగాణ స్వాములు పాల్గొన్నారు గురుస్వాములు కాకర్ల భీమయ్య అప్పి స్వామి రవి స్వామి జంగిటి వెంకటేష్ బండి ఆనంద్ బట్టి బాలరాజు లింగు స్వామి తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకు ఎల్లప్పుడూ వైద్యులు అందుబాటులో ఉండాలి

**- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ థియేటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజలకు ఎల్లప్పుడూ వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవాలందించాలని జిల్లా కలెక్టర్ సంతోష్ అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో నూతన కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ తో పాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి ఆపరేషన్ చేయాలంటే సామాన్య ప్రజలకు ఎంతో కష్టమైనది కాబట్టి ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లో కంటి ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చామన్నారు. గద్వాల ప్రాంతంలోని ప్రజలు చాలావరకు కంటి సమస్యలతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉందని, చాలామంది చిన్న పిల్లలకు కూడా నేడు కంటి సమస్యలు రావడంతో కర్నూలు హైదరాబాదు మహబూబ్నగర్ వంటి ప్రాంతాలకు వెళ్లి కంటి పరీక్షను చేసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అన్ని రకాల సమస్యలకు ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేకుండా భవిష్యత్తులో గద్వాల ప్రజలకు వైద్య పరంగా అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో అన్ని సదుపాయాలను గద్వాలలో ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, జి.వేణు గోపాల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, దౌలు, షుకుర్, రామకృష్ణ శెట్టి , మాజీ ఎంపీపీ విజయ్, రాజారెడ్డి , ప్రతాప్ గౌడ్, జెడ్పిటిసి రాజశేఖర్, డాక్టర్ లు ,నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి అలవాట్లు కలిగి జీవించాలి : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




రాజేంద్రనగర్(మేజర్ న్యూస్ ) సత్యం, ధర్మం, మంచి అలవాట్లు కలిగి జీవించడమే సత్సంగ్ అని, ఠాకూర్ అనుకూల్ చంద్ర స్థాపించిన సత్సంగ్ విహార్ లో ఇదే అంశాన్ని బోధిస్తు ఆచరించడం సంతోషకరమైన విషయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. యుగ పురుషోత్తమ్ పరమ్ ప్రేమామయ శ్రీ ఠాకూర్ అనుకూల్ చంద్ర 137వ జయం తోత్సవాలు, హైదరబాద్ సత్సంగ్ విహార్ 14వ వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని అదివారం రాజేంద్రనగర్ లోని హైదరాబాద్ సత్సంగ్ విహార్ లో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ ఠాకూర్ అనుకూల్ చంద్ర మహారాజ్ ను దర్శించుకున్నారు. ఆనంతరం సత్సంగ్ విహార్ అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మంచిని ఆచరించాలంటే గురువు సారధ్యంలో నేర్చుకోవాల్సి ఉంటుందని, అది సత్సంగ్ విహార్ లలో సాధ్యమౌతుందన్నారు. ప్రధానమంత్రి నరేం ద్రమోడీ చెబుతున్న వికసిత్ భారత్ అంటే దేశం ఆర్థికంగా బాగుండటం, ప్రజలు కావాల్సినంత డబ్బు కలిగి ఉండటం కాదని, సంస్కృతి సంప్రదాయాలు, దేశ చరిత్ర, సత్యం, ధర్మంతో ప్రతి రాష్ట్రం, దేశం విలసిల్లిన ప్పుడే వికసిత్ భారత్ సాధ్యమని ఆయన ఉద్దేశ్యమన్నారు. స్వామీ వివేకానంద లాంటి యుగపురుషులు వికసిత్ భారత్ సాధన దిశగా పనిచేశారన్నారు.

ప్రజల జీవన విధానం, నాగరికత బాగుండాలని గుర్తు చేశారు. భారత్ లో పుట్టిన గురువులు, మేదావులు ప్రజలందరు కలసి మెలసి జీవించాలని కోరుకున్నారని, అదే నేడు ప్రధాని నరేం ద్రమోడీ సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అని అంటున్నారని గుర్తు చేశారు. ప్రాశ్చాత్య నాగరికత కు అలవాటు పడవద్దన్నారు. గురువు బోధించిన మార్గంలో సత్యం తో జీవిస్తే గురువు ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. మంచి అలవాట్లు మనిషిని ఉన్నతునిగా చేస్తాయన్నారు. మన చరిత్ర, మన భవిష్యత్ పై ఆధారపడి ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు కలసి మెలసి జీవించాలన్నారు. ఠాకూర్ అనుకూల చంద్ర మహారాజ్ సేవలు ఎంతో గొప్పవన్నారు. సామాజిక కార్యక్రమాలలో సత్సంగ్ విహార్ చేస్తున్న కృ షి ఎంతో గొప్పదన్నారు. భారత్ ఒక ఆధ్యాత్మిక భావాలు కలిగిన దేశం అని యోగా, ధ్యానం వసుదైక కుటుంబం లాంటి విషయాలను ప్రపంచానికి నేర్పించన ఘనత భారత్ దే నన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అండమాన్ నికోబార్ దీవుల ఎంపీ బిష్ణు పద రాయ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఠాకూర్ అనుకూల్ చంద్ర మహరాజ్ మార్గంలో నడుచుకున్ననాడు దేశం అన్ని రం గాలలో ప్రపంచానికి మార్గదర్శనం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్ డీ ఎల్ శాస్త్రవేత్త డాక్టర్ జీఏ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా 2,500ల సత్సంగ్ విహార్ లు, 15 కోట్ల మంది సభ్యులను సత్సంగ్ విహార్ లు మంచి మార్గంలో నడిపిస్తున్నాయన్నారు. కోల్పోయిన భారతదేశ కీర్తి ప్రతిష్టతలను, సకల సంపదలను తిరిగి రాబాట్టుకోవాలంటే ప్రతి ఒక్కరు ఠాకూర్ అనుకూల చంద్ర మహారాజ్ మార్గంలో నడుచుకోవాలన్నారు. ప్రజలు ఏ రంగంలో పనిచేసు బిన్నప్పటికీ నిజాయితీగా ఉండాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత అడిషనల్ డీసీపీ సుహాన్ చతుర్వేది. హైదరాబాద్ సత్సంగ్ విహార్ ఇంచార్జి కార్యదర్శి అశోక్ గిద్వానీ, బారీ, అవుల ఉచ్చిరప్ప యాదవ్. చంద్రమౌళి లు పాల్గొన్నారు. భజనలు, కీర్తనలతో హైదరాబాద్ సత్సంగ్ విహార్ మార్మోగింది.

# నేడు ప్రజావాణి రద్దు

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః

జిల్లాలో రేపు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ -2 పరీక్షల నేపథ్యం లో అధికారులందరు పరీక్ష విధులకు హాజరు కావడం తో ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రాకూడదని ఆయన తెలిపారు.

# ఇంటిని కాల్చిన దీపం

● ప్రమాదంలో రూ.30 వేలు నగదు, బియ్యం, జొన్నలు, దుస్తులు దగ్ధం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కొడంగల్, డిసెంబరు 15 (మేజర్ న్యూస్): ఇంటిలో వెలిగించిన దీపం అంటుకొని ఇల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. టేకుల్‌కోడ్ గ్రామానికి చెందిన మాల యాదమ్మ ఆదివారం పౌర్ణమి సందర్భంగా ఇంట్లో దేవుడి చిత్రపటాల దగ్గర దీపం వెలిగించింది. అనంతరం ఇంటికి తాళం వేసి కూలీ పనికి వెళ్లిపోయింది. దేవుడి చిత్రపటాల ముందు వెలిగించిన దీపం కింద పడిపోవడంతో మధ్యాహ్న సమయంలో ఇంట్లో నుంచి ఒక్కసారిగా ధట్టమైన పొగలతో మంటలు రావడం గమనించిన స్థానికులు బిందెలతో నీటిని తీసుకొచ్చి ఆర్పేందుకు ప్రయత్నించారు. ఇల్లు కాలిపోతున్న విషయాన్ని కొడంగల్ అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న బియ్యం, జొన్నలు, పప్పుతో పాటు రూ. 30వేల నగదు కాలిబూడిదైనట్లు బాధితురాలు మాల యాదయ్య వాపోయింది. నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం బాధితురాలికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరారు.

# ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 15) : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని, దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మేళ్లబావి తండాలో నిర్వహించిన ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, గ్రామ మాజీ సర్పంచ్ సుగుణ రవి నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ బుజ్జి బాబునాయక్, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూరు బసవేశ్వర్, ఇబ్రహీం, శ్రీను నాయక్, మంగ్యా నాయక్, ఆనంద్ నాయక్, తేజ నాయక్, దేశ్యా నాయక్, కుమార్ నాయక్, వేణు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడుల కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 15):మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ శివాలయంలో సన్నిధాన స్వాముల ఇరుముడులు కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, బంగారి బాబు, మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, బంగారి అశోక్, గడ్డం భాస్కర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, మురళీమోహన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు-2 పరీక్ష కేంద్రంలోకి

# సెల్ ఫోన్‌తో వచ్చిన అభ్యర్థి

● గమనించి పట్టుకున్న చీఫ్ సుపరిండెంట్

● అభ్యర్థిపై మాల్ ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కాలేజ్ ఆఫ్ డెంటల్ సర్జరీలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షాలో ఓ అభ్యర్థి సెల్ ఫోన్తో పట్టుబడ్డాడు.

వివరాలిలా.... వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రూప్ 2 ఎగ్జామ్ సెంటర్ కోడ్ నెంబరు 4419 (శ్రీ సాయి కాలేజ్ ఆఫ్ డెంటల్ సర్జరీ)లో హాల్ టిక్కెట్టు నెంబర్ 2284419441 గల అభ్యర్థి మధ్యాహ్నం పేపర్ రాస్తున్న సమయంలో అనుమాన్పాదంగా ప్రవర్తించడంతో ఛీఫ్ సూపరింటెండెంట్ గమనించాడు. సదరు అభ్యర్థిని తనిఖీ చేయగా లోదుస్తులలో సెల్ ఫోన్ గుర్తించారు. సెల్ ఫోన్ దొరకడంతో పరీక్షా రాయడాన్ని నిలుపుదల చేసి పోలీసులకు అప్పగించారు. శ్రీ సాయి కాలేజ్ ఆఫ్ డెంటల్ సర్జరీ పరీక్షా కేంద్రానికి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వికారాబాద్ ఎస్పి నారాయణరెడ్డిలు వెళ్లి విచారాణ చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభ్యర్థిపై 25/97 సెక్షన్ ప్రకారం మాల్ ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేస్తామని టిజిపిఎస్సి కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్ పత్రిక ప్రకటనలో ప్రకటించారు.

# ఫినాయిల్ తాగి విద్యార్థిని ఆత్మహత్యయత్నం...



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):విద్యార్థి ఫినాయిల్ తాగి అస్వస్థతకు గురైన ఘటన దోమ కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఆదివారం చోటుచేసుకుంది. దోమ మండలకేద్రం లోని ఓ గ్రామానికి చెందిన నందిని అనే విద్యార్థి కస్తూర్బాగాంధీ పాఠశాలలో పదోవతరగతి చదువుతుంది. ఈ క్రమంలో అట్టి విద్యార్థి తోటి విద్యార్థులు ఎవరులేని సమయంలో ఓ విద్యార్థి దగ్గర డబ్బులు దొంగిలించింది. దీంతో గమనించిన తోటి విద్యార్థులు దొంగిలించిన విద్యార్థిని భయభ్రాంతులకు గురి చేయడంతో మనస్థాపానికి గురైంది. పాఠశాలలో ఉన్న ఫినాయిల్‌ను తీసుకొని తాగి అస్వస్థతకు గురైంది. గమనించిన కస్తూర్బా ఉపాధ్యాయులు వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య పరిక్షలు నిర్వహించిన వైద్యులు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి క్షేమంగా ఉందని వైద్యులు తెలిపారు.

## స్థానిక సంస్థల్లో సత్తా చాటుదాం

# అభివృద్ధికి పాటు పాడుదాం...

● వికారాబాద్ నియోజకవర్గ, బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబెర్ వడ్ల నందు



కోట్ పల్లి,మేజర్ న్యూస్ ( డిసెంబర్ 15): స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి అభివృద్ధికి పాటుపడదామని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు తెలిపారు. ఆదివారం వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోట్ పల్లి మండలం జిన్నారం గ్రామంలో ఆయన కోట్ పల్లి మండల ఎన్నికల అధికారి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో 271 బూత్ అధ్యక్షులుగా బి.సాయి కుమార్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ యం. బందయ్య, మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, సీనియర్ నాయకులు శివకుమార్, మాజీ ఎంపీటీసీ శరణ రెడ్డి, రాములు, బీజేవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాంపూర్ బూత్ కమిటీ అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## 4 గడ్డివాములు దగ్ధం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో నాలుగు గడ్డివాములు దగ్ధం అవడం జరిగింది గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివాములకు నిప్పు అంటించారని గ్రామంలో చర్చ జరుగుతుంది. దాదాపు ఈటీవీలో లక్షలలో కూడుకున్నదని రైతులు చర్చించుకుంటున్నారు. గడ్డివాముల దగ్ధం విషయమై అలంపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని గ్రామంలో రైతులు బాధితులు చర్చించుకుంటున్నారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా మేడిశెట్టి రామకృష్ణ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా జడ్చర్ల కు చెందిన మేడిశెట్టి రామకృష్ణ ఎన్నికయ్యారు. తమిళనాడు రాష్ట్రం మదురైలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ రెండు రోజులపాటు నిర్వహించారు. చివరిరోజు ఆదివారం జరిగిన కార్యక్రమంలో 2025 సంవత్సరానికి గాను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్గా మేడిశెట్టి రామకృష్ణ ను ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గా నియమించి ప్రమాణాస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల పేదలకు సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## శ్రీ హర్ష వెలనెస్ సెంటర్ ను ప్రారంభించిన

### బత్తుల మహేష్ యాదవ్, కొండన్న యాదవ్





**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన రవి కొత్తకోట లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హర్ష వెల్నెస్ సెంటర్ ను ముఖ్యఅతిథిగా హాజరైన మహేష్ యాదవ్,కొండన్న యాదవ్ లు ప్రారంభించారు. మహేష్ యాదవ్ మాట్లాడుతూప్రతి ఒక్కరికి ఆరోగ్యం మీద అవగాహన కల్పించడానికి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహర్ష వెల్నెస్ సెంటర్ ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉంది. ప్రజలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మనిషి సరైన మార్గంలో నడవడానికి మంచి అలవాట్లను అలవర్చుకోవడానికి వెల్నెస్ సెంటర్లు చాలా ఉపయోగపడతాయి ఇప్పుడు ఇప్పుడున్న పరిస్థితుల్లో అంతా కల్తీ ఆహారం తినడం వలన, దురావాట్ల వలన చిన్న వయసులోనే జబ్బులు వస్తున్నాయి కాబట్టి ఇదిమంచి పౌష్టిక ఆహారం చిన్నపిల్లల నుండి ముసలి వాళ్ళ వరకు అందరూ నిర్భయంగా తీసుకోవచ్చు అని వారు అన్నారు. శ్రీ హర్ష వెల్నెస్ సెంటర్ ప్రొప్రైటర్ రవి, రాధిక లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్నెస్ సీనియర్ కోచ్ లు నాయిని రాము, నాయిని శివకుమార్, కొండన్న యాదవ్, సత్యం యాదవ్, వై రాజు, అశోక్, వెంకటేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 17న గ్రామపంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్

**పాలమూరు మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్లు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, ఎం వెంకటేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 18 వేల రూపాయలు తక్షణము ఇవ్వాలని కోరారు.ప్రమాద బీమా 10 లక్షలు, అంతేక్రియలకు 30,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులపై అధికారులు, ప్రజాప్రతినిధుల వేధింపులు ఆపాలని,అందరికీ ఐడెంటి కార్డులు, డ్రస్సులు సబ్బులు ,చెప్పులు సామాగ్రి అందించాలని, పెండింగ్లో ఉన్న మూడు, నాలుగు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి కేటగిరీలు వారిగా వారికి వేతనాలు చెల్లించాలని, డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాదు చేపట్టామని, గ్రామపంచాయతీలో పనిచేసే అన్ని రకాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## నేటితో ముగిసిన మద్దిమడుగు జాతర బ్రహ్మోత్సవాలు

### - ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,





**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 11 నుండి ప్రారంభమైన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు నేటితో ఆదివారం నాడు ముగిశాయి, ఈ ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరైనారు, ఆదివారం ఉదయం గవ్వంత పూజలు , మాన్య సూక్తులతో శ్రీ ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర , 108 కలశముల చే మహాస్థాపనం నిర్వహించారు, అనంతరం హనుమాన్ గాయత్రి హెూమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు, సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆలయ కమిటీ చైర్మన్ దేశవత్ రాముల నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మద్దిమడుగు ఆలయ అభివృద్ధికి, నల్లమల్ల ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అచ్చంపేట నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిసి డాక్టర్ సి అనురాధ, మాజీ వైస్ ఎంపీపీ ప్రణీత, ఆలయ కమిటీ చైర్మన్ రాములు నాయక్, గురు స్వామి జయరాం స్వామి, ఆలయ కార్యనిర్వాణా అధికారి రంగాచారి, సిబ్బంది, ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, మాలవి రమణ హనుమాన్ స్వాములు, భక్తులు ఉత్సవాల సందర్భంగా లక్షకుపైగా పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీరావుల గిరిధర్

- జిల్లాలో 31 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-2 పరీక్ష.
- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు..
- సెక్షన్163 BNSS 144 సెక్షన్ అమలు...





**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఈ రోజు గ్రూప్-2 రాత పరీక్షలకు సంబంధించి వనపర్తి జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు పాఠశాల, ప్రభుత్వ బాలుర డిగ్రీ మరియు పీజీ కళాశాల తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం 31 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, వనపర్తి సీఐ, క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు..

### - జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో మొదటి రోజు గ్రూప్-2 పేపర్ 1,2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తెలిపారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల్లో మొదటి రోజు ఆదివారం ఉదయం పేపర్ 1, మధ్యాహ్నం పేపర్ 2 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. అదనపు కలక్టర్ ఉదయం వనపర్తి పట్టణంలోని అనూస్ అకాడమీ స్కూల్లో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి పరీక్షలను పర్యవేక్షించారు. జిల్లాలోని 31 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8569 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్ 1 కు ఉదయం 4408 మంది హాజరయ్యారన్నారు. 4161 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని, 51.4 శాతం హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు. మధ్యాహ్నం జరిగిన రెండవ పేపరుకు 4381 మంది అభ్యర్థులు హాజరు కాగా 4188 మంది అభ్యర్థులు గైర్హాజరు దయినట్లు తెలిపారు. మొత్తంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు తెలియజేశారు.

## దేవరకద్ర లో మారు మోగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆలా



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఆదివారం నాడు స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయం దగ్గర ఏర్పాటుచేసిన.శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడి పూజ.సందర్భంగా. శ్రీ పద్మనాభ.కర్ణం రాజు.గోపాలకృష్ణ గురుస్వామిల..మదనాపురం వారి ఆధ్వర్యము.లో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 18వ పూజ కార్యక్రమం పడిపూజ.మున్నూరు బాలరాజు నారీకేళ గురుస్వామి. పాల్గొని దేవరకద్ర లో మరుమ్రోగే విధంగా 18.వ.పూజ అయ్యప్ప నామ స్మరణలతో మెట్టు మెట్టుకు ఒక సాంస్కృతిక సంగీత పల్లకిలో భక్తులు పరవశించే విధంగా పాటలు పాడుతూ స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణలు అభిషేకాలు చేపట్టారు. 18 మెట్ల దీపాలను వెలిగిస్తూ అయ్యప్ప దీవించగా చల్లగా పిల్ల పాపాలను చూడాలి అంటూ. గురు స్వాముల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి పూజలో పాల్గొనరు. అనంతరం అయ్యప్ప స్వామిలు భక్తులకు తీర్థ ప్రసాదాలను నైవేద్యాలను అందించారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757